క్లుప్తంగా

కొనసాగుతున్న రిలే దీక్షలు



రిలే దీక్షల్లో పాల్గొన్న ఆయా గ్రామాల రైతులు

నర్సాపూర్: రైతులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు మంగళవారానికి 12వ రోజుకు చేరాయి. తమకు కొండ పోచమ్మ కాల్వ వద్దు, సెమీ అర్బన్ ముద్దు అంటూ పలు గ్రామాల రైతులు నర్సాపూర్‌లో రిలే నిరహార దీక్షలు కొనసాగిస్తున్నారు. మంగళవారం దీక్షల్లో చిన్న చింతకుంట, బ్రాహ్మణపల్లి, పెద్దచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు నర్సింహారెడ్డి, కొండల్, పోచయ్య, కొమురయ్య, శేఖాగౌడ్, సుధాకర్‌రెడ్డి, రాజమౌళి పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పీఆర్‌టీయూ నేతలు

మెదక్‌జోన్: ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన 317 సమస్యను పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడంతో ఆయన చిత్రపటానికి జిల్లా కేంద్రంలో మంగళవారం పీఆర్‌టీయూ నేతలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. 317 జీవోతో ఎంతో మంది బాధితులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. పీఆర్‌టీయూ బాధితుల పక్షాన నిలబడి, ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ బాధితులకు న్యాయం చేయాలనే దృఢ సంకల్పంతో క్యాబినెట్ సబ్‌కమిటీకి అన్ని విధాలుగా సహకరించామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందీప్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మెంగని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ

రామాయంపేట(మెదక్): పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధు ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ డీసీ ఐరేని రవీందర్‌గౌడ్ కుమారుడు చిన్ని కృష్ణాగౌడ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు బాటిళ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సాగర్, సభ్యులు దీప్‌చంద్, బాల్‌రాజు, ఉపాధ్యాయురాలు మమత, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాలేదని 27 మంది రైతుల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న రైతులు

కౌడిపల్లి(నర్సాపూర్): అర్హులైన తమకు రూ.1లక్ష రుణమాఫీ కాలేదని 27మంది రైతులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారని ఏఓ స్వప్న, ఏఈఓ రాజశేఖర్‌గౌడ్, దివ్యశ్రీ తెలిపారు. 2018 కటాఫ్ లేకుండా రూ. 2లక్షలు రైతు రుణమాఫీ చేయాలని రైతులు అధికారులను కోరారు.

ఎల్‌ఓసీ అందజేత

పాపన్నపేట(మెదక్): ఆపదలో ఉన్నారిని ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న రామతీర్థం గ్రామానికి చెందిన జకీరా బేగంకు రూ.2 లక్షలు, యూసుఫ్‌పేటకు చెందిన దూదేకుల తాహిమాకుకు రూ.2.5 లక్షల ఎల్ఓసీని మంగళవారం అందజేశారు.

నార్సింగి అభివృద్ధికి ముందుకు సాగుదాం

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల అభివృద్ధికి ముందుకు సాగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నార్సింగి మండల కేంద్రంలోని జీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు బాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి దబ్బాక నియోజవర్గ బీజేపీ కో ఆర్డినేట్ గోవింద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నార్సింగి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవన సముదాయ నిర్మాణం, ప్రభుత్వ ఆస్పత్రి 50 పడకల అస్పత్రిగా తీర్చిదిద్దడం, జాతీయ రహదారిపై బస్టాండ్ నిర్మాణం, మోడల్‌స్కూల్ ఏర్పాటు, కస్తూర్బా పాఠశాల భవనం నిర్మాణం, మండల కేంద్రానికి పలు గ్రామాల నుంచి లింక్ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని తీర్మానం అమోదించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు లింగారెడ్డి, భూషణం, లక్ష్మణ్, దాసు, మల్లికార్జున్, స్వామిగౌడ్, నరేష్ నాయక్, శేఖర్‌రెడ్డి, నారాగౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్లపై నడిచేదెలా..?

- బురదమయంగా అల్లాదుర్గం బస్టాండ్
- అవస్థలు పడుతున్న ప్రజలు



అధ్వాన్నంగా అల్లాదుర్గం గ్రామంలోకి వచ్చే రోడ్డు



బురదమయంగా బస్టాండ్ రోడ్డు

అల్లాదుర్గం(మెదక్): వర్షాలు కురిస్తే చాలు మట్టి రోడ్లు చిత్తడి చిత్తడిగా మారుతున్నాయి.దీంతో బురదమయమైన రోడ్లతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వాహనదారులు ప్రయాణించలేక పోతున్నారు. ఇది ఎక్కడ మారుమూల గ్రామం అనుకుంటే బురదలో కాలేసినట్లే. మండల కేంద్రం అల్లాదుర్గం రోడ్ల దుస్థితి. అల్లాదుర్గం గ్రామంలోకి వచ్చే రోడ్డు గుంతలతో అధ్వానంగా మారింది. వాహనదారులు ఈ రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. పాడైపోయిన రోడ్డుకు కనీసం మరమ్మతులు చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లాదుర్గం బస్టాండ్ ప్రాంతం మరీ దారుణంగా ఉంది. వర్షం కురిస్తే చాలు ఈ ప్రాంతంలో అడుగుపెట్టి, అడుగు తీయలేని విధంగా ఉంది. బస్టాండ్ ప్రాంతంలో చిరు వ్యాపారులు, దుకాణదారులు పడరాని పాట్లు పడుతున్నారు. పంచాయతీ అధికారులు, ప్రత్యేక అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీటీరోడ్డుపై వేసిన మట్టిని తొలగిస్తే ఈ పరిస్థితి ఉండదని, మట్టి రోడ్డుపై సిమెంట్ రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

భూ అక్రమాలకు పాల్పడలేదు



మాట్లాడుతున్న మహ్మద్ అఫ్జల్

శివ్వంపేట(నర్సాపూర్): మా నాన్నకు సంబంధించిన భూమి నా పేరిట పట్టా చేసుకొని అవసరాల నిమిత్తం ఇతరులకు అమ్మానని, ఎలాంటి భూ అక్రమాలకు పాల్పడలేదని మహ్మద్ అఫ్జల్ అన్నాడు. మంగళవారం శివ్వంపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని బిజ్లీపూర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 88బై2లో మా నాన్నకు సంబంధించిన పట్టాభూమి 1–14 గుంటలు ఉండగా, అతను చనిపోయిన అనంతరం తన పేరుపై పట్టా చేసుకున్నానని అన్నారు. 2022 సంవత్సరంలో అవసరాల నిమిత్తం సద్ది మాధవరెడ్డికి విక్రయించానని చెప్పారు. ఈ భూమితో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు నాపై ఆరోపణలు చేస్తున్నారని వాపోయాడు. రికార్డు, పొజిషన్ క్లియర్‌గా ఉన్న భూములను తను కొనుగోలు చేసినట్లు సద్ది మాధవరెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కావాలనే మాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని గ్రామానికి చెందిన షేక్ చాన్, షేక్ జాంగిర్ అన్నారు. గ్రామ దేవతల ఆలయాలకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నా.. కొందరు వ్యక్తులు తప్పుదోవ పట్టిస్తున్నట్లు వాపోయారు.

సింగూర్ నీటిని గుండువాగులో కలపాలి



మాట్లాడుతున్న నాయకులు

టేక్మాల్(మెదక్): సింగూర్ నీటిని గుండు వాగులోకి కలపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా విలేకరులతో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ... సింగూరి నీళ్లను గుండువాగు ద్వారా రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని అన్నారు. సింగూర్ నీళ్లను ఇప్పటికే సంగారెడ్డి జిల్లాలో ఆందోల్, పుల్కల్ మండలాలకు కాల్వల ద్వారా చెరువులు నింపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో కాళేశ్వరం జలాల వాగుల ద్వారా కాల్వల ద్వారా చెరువులు నింపుతున్నారు. సింగూరు ప్రాజెక్ట్ నీళ్లను గుండువాగు ద్వారా టేక్మాల్, అల్లాదుర్గం, పాపన్నపేట్ మండలాల్లో చెరువులు నింపడానికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాగయ్య, నాయకులు బసవరాజు, సంతోష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన



రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు, రైతులు



కౌడిపల్లిలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం పంటల యాజమాన్యం పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై రాజేంద్రనగర్ వరి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.ఎస్జీ మహదేవప్ప, డా.కిరణ్‌బాబు, డా. రాంప్రసాద్‌లు రైతులకు వ్యవసాయం, సాగు పద్ధతులు, పంటలకు ఆశించే చీడపీడలు, అధిక దిగుబడులు సాధించడంపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ పుణ్యవతి, ఏఈఓలు సాయికుమార్, వందన, గౌతమి, రేవతి, ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి రైతువేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పంటల సాగుపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఏఓ స్వప్న ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు రైతువేదికలో హాజరయ్యారు. కాగా వీడియో కన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తలు వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటల సాగుపై రైతులుకు అవగాహన కల్పించారు. ఆధునిక పద్ధతులు, మోతాదుకు మించకుండా రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం ఇతర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఏఈఓలు రాజశేఖర్‌గౌడ్, దివ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు నార్సింగి మండల కేంద్రంలోని రైతువేదికలో విడియో కాన్ఫరేన్స్ ద్వారా రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్, ఏఈఓలు శ్రీనివాస్, నార్సింగిలో ఏఈఓలు విజృంభణ, దివ్య, ఫామ్ ఆయిల్ ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్, రైతులు పాల్గొన్నారు.

రైతు బీమాకు నమోదు చేసుకోండి

పాపన్నపేట(మెదక్): అర్హులైన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5 చివరి తేదీ అని మండల వ్యవసాయ అధికారి కృష్ణ తెలిపారు. 28 జూన్ 2024 వరకు పట్టాదార్ పాస్ బుక్కులు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల రైతులు అర్హులన్నారు. పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డుతో దరఖాస్తు జత పర్చి వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

ప్రమాదకరమైన బోరుబావులు



నస్కల్‌లో పూడ్చకుండా వదిలిన బోర్ బావి

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ప్రమాదకరంగా బోర్ బావులు దర్శనమిస్తున్నాయి. ఈ మేరకు నస్కల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గతంలో తాగునీటి అవసరాల కోసం బోరు వేశారు. ఇందులో నీరు రాకపోవడంతో దానిని పూడ్చకుండా అలాగే వదిలేశారు. కాలనీ చాలా మంది చిన్నారులు తిరుగుతూ ఉంటారు. బోర్ బావిపైన ఎలాంటి మూతలు లేకపోవడంతో చిన్నారులు అడుకుంటూ అక్కడ వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున అధికారులు స్పందించి.. బోర్ బావిని వెంటనే పూడ్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

షరతులు లేని రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణీత

పాపన్నపేట(మెదక్): రైతులకు షరతులు లేని రుణమాఫీ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కరణం పరిణీత డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు రాములు అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాపన్నపేటలో బాలికల పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కన్వీనర్ నారాయణ, నరేష్, నాగిరెడ్డి, ఇమానియల్, చంద్రన్న, నాగేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలుంటే మా దృష్టికి తీసుకురండి

- వ్యవసాయాధికారి రాం ప్రసాద్



టేక్మాల్‌లో దరఖాస్తులు తీసుకుంటున్న ఏఓ

టేక్మాల్(మెదక్): ప్రభుత్వం చేస్తున్న రైతు రుణ మాఫీలో ఎలాంటి సమస్యలున్నా.. తమ దృష్టికి తీసుకురావాలని వ్యవసాయాధికారి రాం ప్రసాద్ అన్నారు. మంగళవారం టేక్మాల్ మండల కేంద్రంలోని రైతువేదికలో రుణమాఫీ ఫిర్యాదుల, రైతు బీమా దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులకు మొదటి విడతలో ఒక కుటుంబానికి సంబంధించి రూ.లక్ష మాఫీ చేసిందరని తెలిపారు. లక్ష లోపు రుణం తీసుకొని మాఫీ కానీ రైతులు ఏవైనా సమస్యలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రత్యేక కౌంటర్‌లను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు. కొత్తగా పాస్‌బుక్ వచ్చిన రైతులు, గత ఏడాది రైతు బీమా నమోదు చేసుకొని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18–59 ఏళ్ల మధ్య ఉన్నట్లయితే ఆగస్టు 4వ తేదీలోగా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారిని కలిసి రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోగలరు. రైతు బీమాకు రైతు బీమా దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లను తమ క్లస్టర్ ఏఈఓలకు అందించాలన్నారు. రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 29 వరకు అవకాశం ఉందన్నారు.

రైసుమిల్లుల్లో అధికారుల తనిఖీలు



శివ్వంపేట(నర్సాపూర్): రైస్‌మిల్‌ని తనిఖీ చేస్తున్న అధికారులు



నర్సాపూర్‌లోని ఓ రైసుమిల్లులో తనిఖీల్లో పాల్గొన్న ఆయా శాఖల అధికారులు

నర్సాపూర్: మండలంలోని పలు రైసుమిల్లుల్లో ఆయా శాఖల అధికారులు మంగళవారం బృందాలుగా వెళ్లి తనిఖీలు చేశారు. నర్సాపూర్‌లోని శ్రీశివసాయి, బ్రాహ్మణపల్లిలోని సాయివెంకటేశ్వర, లింగాపూర్‌లోని తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ రైసుమిల్లుల్లో అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనతో పాటు డీఎంసీఎస్ హరికృష్ణ, సీఐ జాన్‌రెడ్డి, ఎస్ఐలు పుష్పరాజు, శ్రీనివాస్, తహసీల్దార్లు కమలాద్రి, జ్ఞానజ్యోతి మూడు రైసుమిల్లులలో తనిఖీలు చేశామని చెప్పారు.

సకాలంలో బియ్యం ఇవ్వాలి

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రైస్‌మిల్స్ నుంచి ఎఫ్‌సీఐకి సకాలంలో బియ్యం అందజేయాలని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి హరికృష్ణ అన్నారు. మండల పరిధిలో గూడూర్ గ్రామ పరిధిలో ఉన్న బాయిలర్ రైస్‌మిల్‌ను తనిఖీ చేశారు. ఏఎస్ఓ రామకృష్ణ, నర్సాపూర్ ఆర్‌డీఓ జగదీశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎస్ఐ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ నాగేశ్వర్‌గుప్తా, ఉపతహసీల్దార్ షఫీమొద్దీన్ ఉన్నారు.

రికార్డుల పరిశీలన

వెల్దుర్తి(తూప్రాన్): పట్టణంలోని శివసాయి బాయిల్డ్ రైస్‌మిల్‌ను తహసీల్దార్ తులసీరాం తనిఖీ చేశారు. సేకరించిన ధాన్యం విలువలు, ఎంత సీఎంఆర్ ఇచ్చారనే దానిపై రికార్డులు పరిశీలించారు. తనిఖీల్లో ఎంపీడీఓ విఘ్నేశ్వర్, ఎస్ఐ నవత, తహసీల్దార్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది లాయక్, పాండు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని రైసుమిల్లులను జిల్లా అధికారుల ప్రత్యేక బృందం తనిఖీ చేసింది. శివాయిపల్లి, మాడ్శెట్‌పల్లి, ఉత్తులూర్, పెద్దశంకరంపేటలోని రైసుమిల్లుల్లో ధాన్యం వివరాలను, రికార్డులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో రేగోడ్ తహసీల్దార్ బాలలక్ష్మి, టేక్మాల్ తహసీల్దార్ కృష్ణ, పెద్దశంకరంపేట తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎస్ఐ.శంకర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ.శరణప్ప, సూపరింటెండెంట్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

నార్సింగిలో ..

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని హనుమాన్, సప్తగిరి రైస్‌మిల్లులను అధికారులు తనిఖీలు చేశారు. నార్సింగి తహసీల్దార్ కరీం, ఎంపీడీఓ చిన్నారెడ్డి, ఎస్ఐ అహ్మద్ మోహినొద్దీన్‌తో అధికారుల బృందం రైస్‌మిల్లుల్లో ధాన్యం నిల్వలపై వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్‌కుమార్, గ్రామ కార్యదర్శులు, పోలీసులు పాల్గొన్నారు.

తూప్రాన్: డివిజన్ పరిధిలోని నార్సింగి, వెల్దుర్తి, తూప్రాన్‌లో నాలుగు రైస్‌మిల్లుల్లో ఆర్డీఓ జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో రైస్‌మిల్లులపై రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు.

వైభవంగా ఎల్లమ్మ కల్యాణం



ఎల్లమ్మను దర్శించుకున్న నాయకులు



పెద్దశంకరంపేటలో బోనాల ఊరేగింపు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో గౌడసంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం అంగరంగ వైభవంగా ఎల్లమ్మ కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నాయకులు సుహాసినిరెడ్డి, శేషసాయిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శివాంజనేయులు, శ్రీనివాస్‌గుప్త తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గౌడసంఘం అధ్యక్షుడు చంద్రం కృష్ణాగౌడ్, చంద్రం దుర్గాగౌడ్, సత్యనారాయణగౌడ్, పుండరీకంగౌడ్, రమేశ్‌గౌడ్ తదితరులు నాయకులను సన్మానించారు.

బోనాల ఊరేగింపు

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో రేణుకాఎల్లమ్మ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహిళలు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో ఎల్లమ్మకు గౌడసంఘం ఆధ్వర్యంలో బోనాలు తీశారు. గౌడకులస్తులు బోనాలు అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ మండల పరిధిలోని తిమ్మానగర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ, సీడీపీఓ కృష్ణవేణి మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నప్రసన్న, అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి ఆహారం, విద్యాబోధన చేయాలని సూచించారు. పీడీ వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, నీలిమ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ స్మితా వ్యాఖ్యలకు నిరసనగా రాస్తారోకో

చేగుంట(తూప్రాన్): దివ్యాంగులపై అనుచితంగా మాట్లాడిన ఐఏఎస్ స్మితాసబర్వాల్ వ్యాఖ్యలకు నిరసనగా కిష్టాపూర్‌లో బోనాల్ – రామాయంపేట రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల జాతీయవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు గౌతమ్ మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ముత్యాలు, చంద్రం, నవీన్, రమేశ్, ఎల్లయ్య, బారాజజ్, లోకేష్ పాల్గొన్నారు.

◆ సామాజిక తనిఖీ పారదర్శకంగా చేపట్టాలి

కొల్చారం(నర్సాపూర్): గ్రామాల్లో చేపట్టిన ఉపాధి పనులపై జరిగే సామాజిక తనిఖీని పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీఓ లక్ష్మీనర్సింలు సామాజిక తనిఖీ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో గ్రామసభలు ఏర్పాటు చేయాలన్నారు. తనిఖీ సిబ్బందికి గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీఓ మహిపాల్ రెడ్డి, సూపరింటెండెంట్ విఠల్, ఎస్ఆర్పీ రవి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

◆ చిప్పల్‌తుర్తి రైతులకు రూ.60 లక్షల రుణమాఫీ



నర్సాపూర్ రూరల్: మండలంలోని చెప్పల్‌తుర్తి గ్రామానికి చెందిన 50 మంది రైతులకు రూ. 60 లక్షల రుణమాఫీ అయిందని నర్సాపూర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ గోపీనాథ్ మంగళవారం తెలిపారు. రుణమాఫీతో లబ్ధి పొందిన రైతులకు రుణ వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్, రైతులు ఉన్నారు.

◆ అక్రమంగా మట్టి రవాణా చేస్తే చర్యలు

మనోహరాబాద్(తూప్రాన్): అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొండాపూర్ శివారులో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో రెవెన్యూ సిబ్బంది అడ్డుకొని ఒక టిప్పర్‌ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దీంతో టిప్పర్‌ను వాల్టా చట్టం ప్రకారం సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.


◆ రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

రామాయంపేట(మెదక్): రైతుబీమా కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ సూచించారు. మంగళవారం రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో 696 మందికి కొత్తగా పాసుబుక్కులు వచ్చాయని, వీరంతా బీమా చేసుకోవాలన్నారు. ఈనెల 30 లోగా దరఖాస్తు ఫారాలు తమ కార్యాలయంలో అందజేయాలన్నారు.

◆ కష్టపడినప్పుడే మంచి ఫలితాలు

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని, వారికి అండగా జీఎమ్మార్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఉంటుందన్నారు. మంగళవారం మండలంలోని కూచారంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలకు గ్రీన్ బోర్డులతో పాటు, ఆటోమేటిక్ రింగ్‌బెల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ, పాఠశాల ప్రత్యేక అధికారి కృష్ణతేజ, ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, జీఎమ్మార్ సిబ్బంది, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ మనోహరాబాద్‌లో దేశభక్తి దివాస్



మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో స్వామి వివేకానంద గ్రంథాలయం వద్ద దేశభక్తి దివాస్‌ను యువకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్‌ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రోడ్ల పరిశీలన



రోడ్డును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా శిథిలమైనందున సోమవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, ఇతర అధికారులు రహదారిని పరిశీలించారు. రహదారి పూర్తిగా శిథిలమై తాము ఇబ్బందులపాలవుతున్నామని, వెంటనే రోడ్డు మంజూరు చేయించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రి, వెంకటేశ్వర కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సందేహాలుంటే సంప్రదించండి

చిలప్‌చెడ్(నర్సాపూర్): రైతుల రుణమాఫీపై ఏవైనా సందేహాలుంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన చిలప్‌చెడ్ మండలంలోని సోమక్కపేటలో గల పీఏసీఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఏసీఎస్‌లోని రైతుల రుణ ఖాతాలను పరిశీలించామన్నారు. ప్రస్తుతానికి లక్ష వరకు రుణమాఫీ జరిగిందని, త్వరలోనే రూ. 2 లక్షల రుణ మాఫీ జరుగుతుందన్నారు. రుణమాఫీకి సంబంధించి పీఏసీఎస్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ పోచయ్య, ఏఈఓ భూపాల్, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బడి బాటపై అవగాహన

నిజాంపేట(మెదక్): జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో బడిబాటపై కళాకారులతో అవగాహన కల్పించారు. ఈ మేరకు ప్రతీ విద్యార్థి బడుల్లో చదువుకోవాలని తెలిపారు. ప్రభుత్వ బడిలో చదువుకోవాని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, పలు అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిద్దులు, ఎల్లయ్య, శివుళ్ల కృష్ణ, విజయలక్ష్మి, శేఖర్, ఎల్లం, దేవదాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులపై సోమవారం ఎంపీడీఓ రఫిక్ ఉన్నిసా ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే పనులను పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీలో చేపట్టబోయే పశువుల షెడ్‌ల ఏర్పాటు రైతులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ నవాజుద్దీన్ టీఏలు స్వాతి, వినోద సిబ్బంది ఉపేందర్, రతన్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అర్హులైన రైతులు రైతు బీమా చేసుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): అర్హులైన రైతులు రైతు బీమా చేసుకోవాలని ఏఈఓలు భూపాల్, రమ్య అన్నారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 నుండి 59 వయసు ఉన్న వారు రైతు బీమాకు అర్హులన్నారు. కొత్తగా పట్టా పాస్ బుక్ (28 జూన్ 2024) రిజిస్ట్రేషన్ పూర్తయిన రైతులు, ఇప్పటివరకు రైతు బీమా నమోదు చేసుకోని అర్హులైన రైతులు వచ్చే నెల 4 వరకు రైతు బీమా చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు రైతు బీమా దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్‌లు పట్టాదారు స్వయంగా ఏఈఓలకు అందజేయాలన్నారు. అదేవిధంగా రైతుబీమాలో తప్పుల సవరణకు ఈ నెల 29 వరకు అవకాశం ఉందన్నారు.

అపస్మారక స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి



చేగుంట(తూప్రాన్): ఫిట్స్‌తో పడిపోయి అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ బాలరాజు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మాసాయిపేట శివారులో మూర్ఛతో రోడ్డుపక్కన ఓ వ్యక్తి పడిపోయినట్లు గ్రామస్తులు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మూర్ఛతో పడిపోయిన వ్యక్తి మృతి చెంది ఉంటాడనుకొని తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాధితుడు కొన ఊపిరితో ఉన్నట్లు గుర్తించి ప్రథమ చికిత్స చేసి సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వ్యక్తికి సంబంధించిన బంధువులు చేగుంట పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్‌ఐ తెలిపారు.

పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలి

ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణవేణి



చిన్నశంకరంపేటలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న సిబ్బంది



హవేళీఘణాపూర్(మెదక్): విద్యార్థులతో మాట్లాడుతున్న సీడీపీఓ కృష్ణవేణి

హవేళీఘణాపూర్(మెదక్): పిల్లలకు చదువుతో పాటు వారికి పౌష్టికాహారం ఇవ్వాలని ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణవేణి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బ్యాతోల్ మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నప్రసన్న, అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులకు మంచి ఆహారంతో ఆటపాటలతో కూడిన విద్యనేర్పించాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 నెలలు నిండిన చిన్నారులకు పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు మాలతీ, నాగరాణి, జ్యోతి, రాణి పాల్గొన్నారు.

కుర్చీల అందజేత

చేగుంట(తూప్రాన్): మండలంలోని రెడ్డిపల్లి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీలను అందించారు. లయన్స్ సభ్యుడు ఎస్ఎస్ మార్ట్ నిర్వాహకుడు గోపి కుర్చీలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ జిల్లా చైర్మన్ సుఖేందర్, కార్యదర్శి రాంచంద్రం, రమేశ్, అంగన్‌వాడీ కార్యకర్త సురేఖ, నాయకులు మహేశ్, జగతి కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా విధులకు సిబ్బంది

ప్రజావాణికి ఆలస్యంగా అధికారులు



అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయంలో 11 దాటినా ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

అల్లాదుర్గం(మెదక్): నిత్యం విధులకు ఇష్టారాజ్యంగా సిబ్బంది వస్తున్నారు. కలెక్టర్ హెచ్చరికలు కూడా పట్టించుకోవడం లేదు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి సహితం అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. 11 గంటలు దాటిన విధులకు హాజరు కావడం లేదు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా.. జిల్లా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో అల్లాదుర్గం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతి సోమవారం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. అయితే కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొనాల్సి ఉంది. 11 గంటల వరకు అధికారులు, సిబ్బంది రాక పోవడంతో జూనియర్ అసిస్టెంట్, అటెండర్ మాత్రమే ప్రజావాణిలో పాల్గొన్నారు. కొంత కాలంగా సిబ్బంది సమయ పాలన పాటించకుండా 11:30 గంటలు దాటిన తర్వాతే విధులకు హాజరవుతున్నారు. జిల్లా అధికారులు సహితం సిబ్బందిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ సతీశ్‌ను ప్రశ్నించగా.. సిబ్బంది విధులకు ఆలస్యంగా వచ్చిన పనులు ఆగడం లేదన్నారు. సిబ్బంది సక్రమంగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

భూమి కాజేసిన వారిపై చర్యలు తీసుకోండి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న బాధితులు

శివ్వంపేట(నర్సాపూర్): తాతల కాలం నాటి పట్టా భూమిని కాజేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. సోమవారం ఈ సందర్భంగా బాధితులు మహ్మద్ సంథాని, హైమాద్, రిజ్వన్, ఇబ్రహీం, యాసిన్, బురాన్, అయూబ్ మాట్లాడుతూ.. మండల పరిధిలోని బిజ్లిపూర్ గ్రామంలో సర్వేనంబర్ 88బై2 లో 1-14 గుంటల భూమి మహ్మద్ హుసేన్ పేరిట ఉన్న పట్టా భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నకిలీ వ్యక్తుల పేరుతో పట్టా మార్పు చేసినట్లు ఆరోపించారు. అసలైన పట్టాదారుడు మహ్మద్ హుసేన్, అతని కొడుకులు మృతి చెందారని వారి వంశస్తుల పేరిట పట్టా మార్పిడి జరగాల్సి ఉండగా, హుసేన్‌తో ఎలాంటి సంబంధం లేని అఫ్జల్ పేరిట రికార్డు మారిందని వాపోయారు. వారం రోజుల వ్యవధిలో అఫ్జల్ నుంచి సద్ది మాధవరెడ్డి పేరిట భూమి రిజిస్ట్రేషన్ జరిగిన పత్రాలు చూయించారు. జీవనోపాధి నిమిత్తం హైదరాబాదు వెళ్లామని ఈ నెల 17న గ్రామానికి రాగా.. తమ భూమిలో అక్రమంగా గోడ నిర్మాణం చేపట్టిన విషయం గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి వినతిపత్రం అందజేశారు. రికార్డులు, గ్రామంలో భూముల వివరాలు పరిశీలించి న్యాయం చేస్తానని తహసీల్దార్ బాధితులకు హామీ ఇచ్చారు.

బోనాల పండుగకు ఏర్పాట్లు చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్: పట్టణంలో బోనాల పండుగకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ సూచించారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ జైత్‌రాంనాయక్, ఇతర సిబ్బంది, ఆయా పార్టీల నాయకులతో ఆయన సమీక్షించారు. ఈనెల 28, 29 తేదీల్లో పట్టణంలో బోనాల పండుగ చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన తరగతి గది



నార్సింగిలో ప్రాథమిక పాఠశాలలో తడిసిన తరగతి గది

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల తడిసిపోయాయి. మూడు రోజులుగా కురుస్తున్న ముసురుతో తరగతి గదిలోకి నీరుచేరి విద్యార్థులు కూర్చోలేని పరిస్థితి నెలకొంది. ప్రాథమిక పాఠశాలను ఉర్దు మీడియం పాఠశాలకు తరలించారు. ఉర్దు మీడియం పాఠశాల తరగతి గదులు ఉరవడంతో తడిసిపోయాయి. దీంతో 1 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులు ఒకే గదిలో కుర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పారు. అధికారులు స్పందించి ప్రాథమిక పాఠశాల భవనాలు వెంటనే నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలి: కిష్టయ్య

పాపన్నపేట(మెదక్): తెలంగాణలో ఉన్న ముదిరాజులను బీసీ-డీ నుంచి ఏ లోకి మార్చాలని సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మండలాధ్యక్షుడు కిష్టయ్య, యువజన సంఘం మండలాధ్యక్షుడు కిరణ్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

బిల్లులు విడుదల చేయాలి

మెదక్ కలెక్టరేట్: పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. వీరికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు మద్దతు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

రేగోడ్(మెదక్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజయ్య కోరారు. రేగోడ్‌లో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరస్తులు సోషల్ మీడియాలో పంపే లింకులు, మెస్సేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. ఫోన్‌లో ఆధార్, బ్యాంకు వివరాలు, ఓటీపీలు తెలపొద్దని చెప్పారు. ఏఎస్ఐ మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వ తొలగింపుపై ఫిర్యాదులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు భూ సమస్యలపై సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా బిజ్లిపూర్‌లోని ఈరప్ప చెరువు పంట కాల్వను తొలగించారని రైతు భిక్షపతి ప్రజావాణి ఫిర్యాదు చేశాడు. దీనిపై ఇరిగేషన్ శాఖ చర్యలు తీసుకునేలా నివేదించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్‌చారి చెప్పారు.

వైభవంగా ఎల్లమ్మ కల్యాణోత్సవం

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో సోమవారం కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త విగ్రాం వేణుగోపాల్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో గౌడసంఘం రేణుకాఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో గ్రామ దేవతలకు పూజలు చేసి గంగకు వెళ్లారు. అంతకు ముందు ఆలయంలో ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు చంద్రం కృష్ణాగౌడ్, చంద్రం దుర్గాగౌడ్, పుండరీకంగౌడ్, సత్యనారాయణగౌడ్, మోతిలాల్‌గౌడ్, రమేశ్‌గౌడ్, దుర్గాగౌడ్, పెంటాగౌడ్, శెట్టయ్య, శ్రీనివాస్‌గుప్తా, కుర్మలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కౌడిపల్లిలో పోతురాజులు విన్యాసం

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): సీఎం రేవంత్‌రెడ్డి బీసీలకు హామీ ఇచ్చిన డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని మండల బీజేపీ నాయకులు తహసీల్దార్ ముసాద్దీక్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నాగేష్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు నవీన్ గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, ప్రధాన కార్యదర్శి సిద్ధిరాములు, ఉపాధ్యక్షుడు రాములు, టేక్మాల్ పట్టణాధ్యక్షులు నాగరాజు, అశోక్, భూత్ అధ్యక్షులు వెంకటేష్, సురేష్, ప్రకాష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ ఓబీసీమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేందర్, రాకేష్, కృష్ణ, గంగాగౌడ్, రాజు, సురేశ్, విష్ణు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని చిన్నశంకరంపేట, నార్సింగి మండల కేంద్రాల్లో బీజేపీ నాయకులు తహసీల్దార్‌లకు వినతిపత్రం అందించారు. సోమవారం చిన్నశంకరంపేట బీజేపీ ఓబీసీ మండలాధ్యక్షుడు మూర్తి శంకర్ ఆధ్వర్యంలో తహసీల్దార్ మన్నన్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోగుల రాజు, దశరథం, నాయకులు మహేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

నార్సింగిలో.. నార్సింగి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని తహసీల్దార్ కరీంకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, ఓబీసీ మండలాధ్యక్షుడు పోచమ్మల స్వామి, పట్టణాధ్యక్షుడు శిర్న చంద్రశేఖర్, నాయకులు లక్ష్మణ్, నరేశ్, యాదగిరి, సత్యం, నాగరాజు, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

నిజాంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సురేశ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సిద్ధిరాములు, రాములు, నాయిని ప్రసాద్, రంజిత్‌రెడ్డి, ఆకుల రమేశ్, అంజయ్య, భానుచందర్, నాయకులు పాల్గొన్నారు.



కౌడిపల్లిలో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ ఓబీసీమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్



నిజాంపేట మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

పట్టాభూమి లాక్కుంటే ఆత్మహత్యలే..



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రైతులు

రామాయంపేట(మెదక్): 25 ఏళ్లుగా సాగులో ఉన్న తమ పట్టా భూమిని కొందరు లాక్కోవడానికి యత్నిస్తున్నారని రైతులు సోమవారం తమ కుటుంబాలతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు పట్టణానికి చెందిన అన్నదమ్ములైన మల్లయ్య, రాజయ్య అనే రైతులు తమకు న్యాయం జరుగకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వారు పురుగుల మందు డబ్బాలతో కార్యాలయం ఎదుట బైఠాయించారు. బాధిత రైతులు మాట్లాడుతూ.. ఈవిషయమై తాము పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా తమకు న్యాయం జరుగడం లేదని వాపోయారు. తమకు న్యాయం చేయాలని వారు తహసీల్దార్ రజనికుమారికి వినతిపత్రం సమర్పించారు.

ప్రతిపాదనలు మార్చాలి



నర్సాపూర్‌లో చేపట్టిన రిలే నిరహార దీక్షలో రైతులు

నర్సాపూర్: సంగారెడ్డి రీచ్-2 కాల్వ నిర్మించనున్న గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నందున కాల్వ ప్రతిపాదనలు మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. కొండపోచమ్మ కాల్వ వద్దు సెమి అర్బన్ ముద్దు అంటూ రైతులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు సోమవారం నాటికి 11వ రోజుకు చేరాయి. రిలే దీక్షలో జగ్యతండా, పెద్దచింతకుంట, చిన్నచింతకుంట, చెన్నాపూర్ గ్రామాల రైతులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్, కిషన్‌నాయక్, అంజాగౌడ్, అంజయ్య, పోచయ్య,తుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ బోనాలను ఘనంగా నిర్వహించాలి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు బోనాల వేడుకల కోసం చర్యలకు తీర్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ రాజు, నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

◆ పాఠశాలలో శిక్షా సప్తహ్

పెద్దశంకరంపేట(మెదక్): అన్ని పాఠశాలల్లో సోమవారం శిక్షా సప్తహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికల ఉన్నత, ప్రభుత్వ ఉన్నత, జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటేశం పాల్గొన్నారు. నీటి సంరక్షణ, పొదుపుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పాపన్నపేటలో..

పాపన్నపేట(మెదక్): జాతీయ విద్యావిధానం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం శిక్ష సప్తాహ నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని నాగ్సానిపల్లి, గాంధారిపల్లి, యూసుఫ్‌పేట, ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి నీలకంఠం పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం నజీరుద్దీన్, అశోక్ కుమార్, సిద్దేశ్వర్, ముజీబ్, రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ రైతుబీమాకు దరఖాస్తుల స్వీకరణ

రేగోడ్(మెదక్): రైతుబీమా కోసం రైతులు సోమవారం వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేశారు. ఈ సందర్భంగా ఏఓ జావీద్ మాట్లాడుతూ.. రైతుబీమా కోసం అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 17 గ్రామాల్లో 530 మంది రైతులు ఉన్నారని, అందరూ ఆగస్టు 4వ తేదీ లోపు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు వినిత్, సునీల్, భూలక్ష్మి ఉన్నారు.

◆ టీఆర్‌టీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

రామాయంపేట(మెదక్): తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) మండల శాఖ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీద్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. అధ్యక్షుడిగా నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్‌గౌడ్, నిజాంపేట మండల శాఖ అధ్యక్షుడు నవీన్ రత్నాకర్, జిల్లా బాధ్యులు దేశపతి మోహన్ శర్మ, ప్రభాకర్, రమేశ్‌కుమార్, వెంకట్ రెడ్డి, శ్రీధర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

◆ 'అలా మాట్లాడడం సరికాదు'

మెదక్ కలెక్టరేట్: దివ్యాంగులను కించపరిచేలా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మితాసభర్వాల్‌పై చర్య తీసుకోవాలని ఎన్‌పీఆర్డీగౌరవ అధ్యక్షుడు బసవరాజు ప్రభుత్వాన్ని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు యశోద, గౌతమ్ పాల్గొన్నారు.

◆ స్థలం కేటాయించండి

కొల్చారం(నర్సాపూర్): దంపుయార్డ్‌కు స్థలం కేటాయించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో గ్రామస్తులు కోరారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ గఫూర్ మియా సర్వే చేపట్టి స్థలం సేకరిస్తామన్నారు. ఎంపీడీఓ లక్ష్మీనర్సింలు, అధికారులు పాల్గొన్నారు.

◆ నష్టపరిహారం ఇప్పించండి

నర్సాపూర్: కరెంట్‌షాక్‌తో తమ ఎద్దు మరణించిందని తనకు నష్టపరిహారం ఇప్పించాలని తిమ్మాపూర్‌కు చెందిన రైతు రాజేశ్ ప్రజావాణిలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. సోమవారం ప్రజావాణిలో ఐదు వినతిపత్రాలు వచ్చాయని ఆర్డీఓ చెప్పారు.

◆ అంబేడ్కర్ భవనం నిర్మించాలి

మెదక్ కలెక్టరేట్: జిల్లా కేంద్రం మెదక్‌లో అంబేడ్కర్ భవనం నిర్మించాలని, మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్, మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మైసయ్య, నాయకులు పాల్గొన్నారు.

◆ ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలి

చేగుంట(తూప్రాన్): కొత్తగా పట్టా పాస్‌పుస్తకాలు తీసుకున్న రైతులు ఆగస్టు 5లోగా రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

◆ సొసైటీలో 587 మంది రైతులు రుణమాఫీకి అర్హులు

రామాయంపేట(మెదక్): రామాయంపేట సహకార సంఘంలో అప్పు తీసుకున్న 1087 మందిలో 587 మంది రైతులు రుణమాఫీకి అర్హత సాధించారని సహకార సంఘం చైర్మన్ చంద్రం పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... రుణమాఫీ అయిన రైతులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫొటోలు, పహాణీ, ఈసీ పత్రాలు కార్యాలయంలో అందజేయాలన్నారు.

◆ ఇనాం భూములకు పట్టాలు ఇవ్వండి

మెదక్ కలెక్టరేట్: ఇనాం భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం భూ సర్వే పేరుతో కాస్తు కాలం పూర్తిగా రద్దు చేయడం వల్ల పాస్ పుస్తకాలు రాలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

◆ పాఠశాలలో టీఎల్ఎం మేళ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మనంతయపల్లితండా పాఠశాలలో ఉపాధ్యాయులు టీఎల్ఎం మేళను నిర్వహించారు. సోమవారం హెచ్ఎం స్రవంతి, ఉపాధ్యాయుడు ప్రేంకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి లోకాస్ట్ మెటీరియల్‌తో బోధనోపకరణలు సిద్ధం చేసి ప్రదర్శించారు.

◆ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

శివ్వంపేట(నర్సాపూర్): ఉపాధ్యాయ వృతి పవిత్రమైందని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. మండలంలోని గోమారం బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో, శివ్వంపేట ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులను సోమవారం ఎంఈఓ సన్మానించారు.